# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 53 పేజీలు - 6 గురువారం 16 జనవరి 2025


## నిషేధించినా ఆగని చైనా మంజా విక్రయాలు

- చైనా మాంజాతో ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఆసుపత్రికి తరలింపు

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 15:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం నిషేధించినా, పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసినా కొందరిలో మార్పు రావడం లేదు. చైనా మాంజా కారణంగా కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది. కొంతమంది ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. తాజాగా కామారెడ్డిలోని రామారెడ్డిలో బైక్‌పై వెళ్తున్న జావెద్ అనే వ్యక్తి గొంతుకు చైనా మాంజా తగిలి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. జావెద్ సైలన్ బాబా కాలనీకి చెందిన వాసిగా గుర్తించారు. మరో ఘటనలో హైదరాబాదర్‌లోని నారాయణగూడ పీఎస్ లిమిట్స్‌లో మరో ప్రమాదం చోటు చేసుకుంది.

## ఎఐసిసి నూతన భవనాన్ని ప్రారంభించిన ఖర్గే





**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:** కొత్త ఢిల్లీలోని కోట్లా రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆరు అంతస్థుల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు.ప్రస్తుతం అక్బర్ రోడ్డు 24వ నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగానే పార్టీలు సొంత భవనాలు నిర్మించుకున్నాయి. ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డులోనే కాంగ్రెస్ కార్యకలాపాలు నిర్వహించింది. 1978 నుంచి ఇది ఏఐసీసీ కేంద్ర కార్యాలయంగా ఉంది.కోట్లా మార్గ్కు ఏఐసీసీ కార్యాలయాన్ని తరలించినా.. అక్బర్ రోడ్డు నుంచి కూడా కార్యకలాపాలు ఉంటాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. 2008లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ లో కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ప్రభుత్వం స్థలం కేటాయించింది. అనంతరం దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ నుంచి కోట్లా మార్గ్ వైపు ప్రవేశాన్ని మార్చుకున్నారు. 2009లో కేంద్ర కార్యాలయం నిర్మాణం మొదలు పెట్టారు. 15 ఏళ్ల పాటు ఇందిరా గాంధీ భవన్ నిర్మాణం సాగింది. దీనిని నేడు లాంచనంగా ప్రారంభించారు. ఈ నూతన భవనానికి ఇందిరా భవన్ గా నామకరణం చేశారు.

## సముద్రపు పొదిలో అత్యాధునిక యుద్ధ నౌకలు



- జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ!

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:-** ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో భారత్ అగ్రగామి కావాలన్న లక్ష్యసాధన దిశగా మరో ముందడుగు పడింది. భారత నావికా దళం మరింత బలాన్ని పుంజుకుంది. నేవీ అమ్ముల పొదిలోకి అధునాతన యుద్ధనౌకలు చేరాయి. ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ముంబైలోని నేవల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, ఐఎన్ఎస్ వాఘ్ షీర్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం నేవీ ముంబయి లోని ఖర్ఘర్‌లోని శ్రీశ్రీశ్రీ రాధా మదన్‌మోహన్‌జీ ఆలయా న్ని ఇస్కాన్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధనౌకల్లో ఐఎన్ఎస్ సూరత్ ఒకటి. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద ఈ యుద్ధనౌకను అభివృద్ధి చేశారు. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధనౌకలో అధునా తన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయని నేవీ తెలిపింది. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం. ఐఎన్ఎస్ నీలగిరిః పి 17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయా రుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్: పి 75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో ఈ యుద్ధనౌకను అభివృద్ధి చేశారు.భారత నౌకాదళం శక్తిని బలోపేతం చేయడానికి

వివరాలు 2లో

## నీటి కేటాయింపుల్లో బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంత రాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ సీఎం కు లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:** తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డ బ్ల్యూడీఏ) -1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయం పై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-II) ఎదుట బలమైన వాదనలు విని పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)- 2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజె క్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీ ఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌనిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టా లని సూచించిందని సీఎం తెలిపారు.కేడబ్ల్యూడీటీ-II తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభు త్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటు వంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో



## తెలంగాణకు మద్దతు ఇవ్వండి...

- సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి 15:** సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కేంద్రం కూడా సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి

వివరాలు 2లో

## కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:**మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న ళ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ

వివరాలు 2లో

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ



- ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ
- రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ
- వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:** తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి,

వివరాలు 2లో

## రైతు భరోసా తదితర పథకాల అమలు

- 21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి




## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

- కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి



## సముద్రపు పొదిలో అత్యాధునిక యుద్ధ నౌకలు

(మొదటి పేజీ తరువాయి)

మూడు గొప్ప శక్తులు సిద్ధం అయ్యాయి. ఇది భారతదేశ సముద్ర సరిహద్దును అభేద్యంగా చేస్తుంది. కొత్త సంవత్సరం ప్రారంభం భార త నౌకాదళానికి చారిత్రక ఘట్టాన్ని తీసుకొచ్చింది. ముంబైలోని నేవల్ డాక్ యార్డ్‌లో ప్రధాని మోదీ ఈ మూడు అత్యాధునాతన యుద్ధనౌకలు భారత నావికాదళానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... భారతదేశం మొత్తం ప్రపంచంలో ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో నమ్మక మైన, బాధ్యతాయుతమైన భాగస్వామిగా గుర్తింపు పొందిందని అన్నారు. భారతదేశం విస్తరణ స్ఫూర్తితో పనిచేయదు, భారతదేశం అభివృద్ధి స్ఫూర్తితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. మూడు ప్రముఖ నౌకాదళ యుద్ధ నౌకలు భారత దేశంలోనే నిర్మించబడటం గర్వించదగ్గ విషయమన్న ప్రధాని మోదీ.. నేటి భారత్ ప్రపంచంలోనే ప్రధాన సముద్ర శక్తిగా ఎదుగుతోం దన్నారు. డిస్ట్రాయర్, ఫ్రిగేట్, జలాంతర్గామి కలిసి పని చేయడం ఇదే తొలిసారి అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మూడూ మేడ్ ఇన్ ఇండియా కావడం గర్విం చదగ్గ విషయం. అతిపెద్ద విషయం ఏమిటంటే, ఈ ఫ్రంట్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు మేడ్–ఇన్–ఇండియా ఉత్పత్తులు, కాబట్టి, ఇండియన్ నేవీ, ఇం జనీర్లు,సిబ్బంది మొత్తం దేశాన్ని అభినందించారు ప్రధాని మోదీ.

## తెలంగాణకు మద్దతు ఇవ్వండి...

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్రం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయడం ఆవశ్యమన్నారు. ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెమీ కండక్టర్ మిషన్ పురోగతిపై ఆయన అభినం దనలు తెలిపారు. వచ్చే నెల 24న హైదరాబాద్ లో నిర్వహి ంచనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి15:** భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉందని, విచారణకు ఈనెల 17న హాజరవుతానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు గతంలో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మాసబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌ను దర్యాప్తు అధికారిగా డీసీపీ విజయ్‌కుమార్ నియమించారు.

## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి15:** తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు.

## గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్‌పై నుంచి ఒకరి మృతి

**తొలిఅక్షరం/యాదాద్రి భువనగిరి, జనవరి 15:** సంక్రాంతి పండగ పూట కొన్ని కుటుంబాల్లో విషాయాలు చోటుచేసుకుంటున్నాయి. గాలిపటాలు ఎగరవేయాలని యువకుల అత్యుత్సాహాలు ప్రమాదాలను కొనితెచ్చుస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పండుగపూట విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గాలిపటం ఎగురవేస్తూ నరేందర్ అనే వ్యక్తి బిల్డింగ్ పైనుంచి జారిపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నరేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, గాలిపటాలు ఎగరవేసేటప్పుడు కింది జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## నీటి కేటాయింపుల్లో బలమైన వాదనలు వినిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలోని తన అధికారిక నివాసం లో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపు తూ లేఖలు రాయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజె క్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రా నికి సమాచారం ఇవ్వాలనే విష యాన్ని లేఖల్లో ప్రస్తావి ంచాలని సీఎం సూచించారు.పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయిం చాలని సీఎం అధికారులను ఆదే శించారు. సమ్మక్క సారక్క బ్యారే జీ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపో తలకు అనుమ తులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

## కెటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్‌ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఎ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరఫు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతో పాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

# రైతు భరోసా తదితర పథకాల అమలు

- 21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి

**తొలిఅక్షరం/హైదరాబాద్,జనవరి15:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ప్రతివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్‌ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తర ణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కేసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమిక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనుంది అధిష్ఠానం. వచ్చే జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమిష్టిగా సన్నద్ధం కావాలని నిర్దేశర చేశారన్నారు. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్ఠానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.



## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

- కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, జనవరి 15:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది.అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021–22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇఆ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఆ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# చిన్న కొర్పోల్ గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

- తొలి అక్షరం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రధానోత్సవం

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో (రంగవల్లులు ముగ్గుల పోటీలను తొలి అక్షరం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అత్యధిక సంఖ్యలో (మగువలు) ఆడపడుచులు పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందించడంతో పాటు గ్రామంలో చిన్నరులతో డాన్స్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి పిట్టల శివాని వైఫ్ ఆఫ్ శ్రావణ్ కుమార్, రెండో బహుమతి ఆత్మకూరు శ్రావణి ఫాదర్ ఆఫ్ సారయ్య, తృతీయ బహుమతి కొయ్యడ రవళి మదర్ ఆఫ్ కవిత, నాలుగవ బహుమతి చింతల కవిత వైఫ్ ఆఫ్ వేణుగోపాల్ చింతల, ఐదవ బహుమతి పూజారి పూజిత లను ఎంపిక చేయడం జరిగింది. మిగతా వారికి కూడా కన్సోలేషన్ బహుమతులు అందించడం జరిగింది. ఇట్టి ముగ్గుల కార్యక్రమానికి డోనర్స్ దాతలు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం జరిగింది, ముందుగా పిట్టల సాంబయ్య ఆర్, ఐ, గీసుగొండ ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్,ఐ,సి. పులి రాజు, చింతల వేణుగోపాల్ గౌడ్, గంగాపూరిచంద్రమౌళి గౌడ్,పానుగంటి రవి చారి,మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి, మాలోత్ దేవేందర్ నాయక్ , చిరబోయిన నాగార్జున్ సౌండ్స్ , అండ్ డెకరేషన్స్, గై సంపత్ కుమార్, ఈ కార్యక్రమాన్ని నిర్వహణ, న్యాయ నిర్ణయితలుగా పబ్బతి సుధాకర్, కొయ్యడ సుధాకర్, పిట్టల రాజ్ కుమార్, కొయ్యడ ఐలయ్య,పులి రాజు లు ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించడం జరిగింది.















## మండల కేంద్రంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తొలిఅక్షరం/నరసింహుల పేట జనవరి 15:** మండలం లోని అన్ని గ్రామాలలో మంగళవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా రైతులు గ్రామంలో వ్యవసాయ పాడి పంటలు సమృద్ధిగా పండి చల్లగా చూడాలని గ్రామదేవతలను దర్శనం చేసుకున్నారు అనంతరం మండల కేంద్రంలో వివిధ పార్టీ నాయకులు సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి కొంత మంది మహిళలకు గెలిచిన వారిలో భాగంగా కొంతమంది మహిళలకు బహుమతులు అందజేశారు ఈ సంక్రాంతి వేడుకలలో పలు ఆలయాలలో భక్తులు కిటకిటలాడారు మండల కేంద్రంలో తో పాటు గంగిరెద్దు సంబరాలు ఇంటింటికి తిరిగి గంగిరెద్దుతో నాట్యం చేపించి ప్రజలను ఆకర్షించుకున్నారు


## 3టీ టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన మోత్కుల గూడ కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/నందిగామ, జనవరి15:** రంగారెడ్డి జిల్లా, నందిగామ మండల, మోత్కుల గూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు 3టీ టివి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రామం పంచాయతీ అధ్యక్షులు జెట్ట.కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు.3టి టీవీ యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామన్న గూడెంలో కనుమ సంక్రాంతి సంబరాలు..







**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 15:** నెల్లికుదురు మండలం రామన్నగూడెంలో ఘనంగా కనుమ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా రైతులు గ్రామంలో వ్యవసాయ పాడి పంటలు సమృద్ధిగా పండిన సందర్భంగా రైతులు పాడి పశువులను ఊరి చివరన ఉన్న ప్రదేశంలో మామిడి తోరణాలతోపశువులను అలంకరించి దాటుడు కార్యక్రమంనిర్వహించారు.అనంతరం రైతులు సాహపంక్తి భోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు పాశం శ్రీను, పాశం వీరయ్య ,బండి రామచంద్రయ్య అకుతోట ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జెపి దర్గాలో గుసూల్ -ఏ -షరీఫ్

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి15:** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో బుధవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుసూల్ -ఏ- షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే దర్గా ఉర్సు నేపథ్యంలో ప్రతి ఏటా గుసూల్ -ఏ- షరీఫ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా దర్గాలో బాబాల సమాధులను పాలతో శుభ్రపరిచి అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఉర్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, మాజీ సర్పంచులు మిట్టు నాయక్, అజయ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి, యువ నాయకుడు శివ చారి, ఇంద్రసేనారెడ్డి, గుండు గోపాల్ నాయక్, శంకర్, సభావత్ గోపి నాయక్, రామ్ నాయక్, జంగయ్య యాదవ్, నవాజ్, ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుల గూడ గ్రామ, షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- భోగి,సంక్రాంతి,కనుమ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలి
- కాంగ్రెస్ యువ నాయకులు జెట్ట.మహేందర్



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి15:** భోగ భాగ్యాలనిచ్చే ఈ సంక్రాంతి భోగి సరదాలనిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ మీ జీవితంలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ నియోజకవర్గంలోని రైతన్నల ఇండ్లన్నీ మకర సంక్రాంతి నూతన కాంతులతో కళకళలాడాలని, పాడి పశువులతో అభివృద్ధిలో ఉండాలని,అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. మరియు ప్రత్యేకంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి భోగి,సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు ప్రతి ఒకరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఈ పండగ ఆనందమయం కావాలని కోరుకుంటూ మరోసారి మీకు మీ కుటుంబ సభ్యులకు,ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.

## నాగులపల్లి గ్రామ, షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- భోగి,సంక్రాంతి,కనుమ మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,షాద్ నగర్ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు, తూర్పటి వేంకటేష్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి14:** భోగ భాగ్యాలనిచ్చే ఈ సంక్రాంతి భోగి సరదాలనిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ మీ జీవితంలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ నియోజకవర్గంలోని రైతన్నల ఇండ్లన్నీ మకర సంక్రాంతి నూతన కాంతులతో కళకళలాడాలని, పాడి పశువులతో అభివృద్ధిలో ఉండాలని,అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇంటి ముందు కళకళలాడే రంగురంగుల ముగ్గులు, మనకే సొంతమైన ఆచారాలు, బసవన్నల ఆటపాటలు, చిన్నపిల్లల బోసినవ్వులతో యువకుల కేరింతల నడుమ పతంగుల సరదా విన్యాసాలు, కొత్త వంటకాల రుచులతో ఈ పండగ ఆనందమయం కావాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు,ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు.

## అంగరంగ వైభవంగా చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 15:** వరంగల్ జిల్లా లింగగిరి గ్రామంలో లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పాల్గొని లక్ష్మి చెన్నకేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, దొంతి అవియుక్త్ రెడ్డి. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే మాధవరెడ్డి వారి కుమారుడు యువనేత అవియుక్త్ రెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి కండువా కప్పి వేదమంత్రాలతో అందరినీ ఆశీర్వచనం అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ఆర్థిక అభివృద్ధి,జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు మండల నాయకులు టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తదితర కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరద బాధితులపట్ల ఎన్నార్త్రై దాతృత్వం..!!

- ఆహాల్యా దేవిపుట్టిన గడ్డపై మమకారంతో రావిరాల వరద బాధితుల పట్ల శ్రీరామగిరి గ్రామస్తులు ఎన్నారైల ఔదార్యం..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 15:** వరద బాధితులను ఆదుకోవడమే కోసం మండలంలోని శ్రీరామగిరి గ్రామస్తులు,ఎన్నారై శ్రీనికేతన్ సయుక్తంగా చేయూత నిచ్చారు. ఇటీవల సంభవించిన వరదకు గురియ్యి సర్వం కోల్పోయిన బాధితులకు ఆదుకుంటమని ఎన్నారై శ్రీ నికేతన్, సాకారంతో వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆదూరి కళాధర్ రాజు నేతృత్వంలో వరద బాధితులనుఆదుకుంటామాన్నారు.మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల వరద బాధితులకు గురి అయిన వారికి శ్రీ వివేకానంద సంస్కృతి సమితి నిర్మాణ సహకారం ఎన్నారై శ్రీ నికేతన్ నానమ్మ అహల్య దేవి సంస్మరనార్థంసంక్రాంతి పండుగను పురస్కరించుకొని రావిరాల గ్రామ వరద బాధితులకు శ్రీరామగిరి గ్రామస్తులు పదిహేను మంది కలిసి సుమారుగా 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. వీరి తోపాటు ఇందుకు శ్రీరామగిరి వాస్తవ్యులు రావిరాల మాజీ పట్వారి జనార్దన్ రావు మనుమడు శ్రీనాథ్ కుమారుడు అయినటువంటి శ్రీనికేత్ అమెరికా నుండి అత్యధిక విరాళం అందించినారు.శ్రీ నికేత్ నానమ్మ అహల్యాదేవి జన్మనిచ్చిన రావిరాల గ్రామం కావడంతో వరదల్లో తీవ్ర నష్టం వాటిల్లడంపట్ల, ఈ విషయం తెలుసుకొని స్పందించి చేయూతనివ్వాడనికి ముందుకు వచ్చారు.గతంలో శ్రీరామగిరి వాస్తవ్యులైనటువంటి ఉషాకర్ హైదరాబాదులోని నిర్మాణ్ సంస్థ సహకారంతో సుమారు 350 మందికినెలకు సరిపోను సరుకులు గతంలో అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో శ్రీరామగిరి గ్రామం నుండి వరద బాధితులకు కొంత సహకారం అందించడా నికి కృషి చేస్తామని శ్రీ వివేకానంద సంస్థ సమితి కార్యదర్శి డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జి నరేష్,జే. రాములు,దోనికని మల్లయ్య ,డి.మనోజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## 3టీ టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన రాయికల్ శ్రీనివాస్ కాంగ్రెస్ యువ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 15:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హెూటల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 3టీ టివి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ ఆవిష్కరించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు.3టి టీవీ యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన లింగగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర

- దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు



**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి15:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర వైభవంగా ముగిసింది. దూర ప్రాంతాల ప్రజలు భక్తులు,కుటుంబ సభ్యులు అందరూ దేవుడిని దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నా రు ఈ సందర్భగా భక్తులు"కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం ప్రత్యక్షంగా లింగగిరిలో వెలవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారి యొక్క ఆనందాన్ని పంచుకున్నారు." బోగీ,సంక్రాంతి,కనుమ సందర్భంగా దేవుడికి భక్తులు దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు,మొక్కులు సమర్పిం చుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ సందర్భగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదువురవకుండ ఆలయ కమిటీ సభ్యులు నిరంతరం ప్రత్యేక చొర వ.తీసుకొని జాతరను విజయవంతం గా పూర్తిచేశారు. అంచెలంచెలుగాఎదుగుతున్న లింగగిరి చెన్నకేశవ స్వామి జాతరలొ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లాలోని వివిధ మండలాల పోలీస్ బృందాలు ప్రతేక శ్రద్ధవహించి జాతరలోని శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా సహకరించారు.ఈ సంధ్బంగా ప్రజలు... గ్రమ ఆలయకమిటి సభ్యులకు,పోలీసు అధికారులకు ప్రతేకధన్యవాదాలు తెలిపారు.జాతర అనంతరం ఆలయ కమిటీ,గ్రామ పెద్దలు స్వామీ వారిని ఈరేగించి జాతరని ముగించారు. స్వామీ వారి దర్శనం,ప్రతేక పూజలు,ఎద్దుల బండి ప్రభలు,గ్రామ ప్రజల కోలాటాలాతో అంగరంగ వైభవంగా జాతార ఘనంగా ముగిసింది.

## మానుకోటలో ఘనంగా మాయవతి జన్మదిన వేడుకలు





**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 15:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీఎస్పీ అధినేత మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.బిఎస్పి జాతీయ అధ్యక్షురాలుఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి69వ జన్మదిన వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు కేకు కట్ చేసి అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఈ సందర్భంగా.జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్ రాష్టంలో మాయావతి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన సందర్భంలో ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనార్టీలకు భూమిలేని నిరుపేదలకు 7 లక్షల ఎకరాలు భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉత్తరప్రదేశ్ లోని జిల్లాలకు మహనీయుల పేర్లు పెట్టడం, అలాకాకుండా మహనీయుల పేర్ల మీద యూనివర్సిటీ లు నిర్మించారని,రెండు లక్షల మంది రౌడీ లను జైల్లో వెయ్యడం, ఈ దేశంలో ఉండే 85% శాతం బహుజనుల కోసం, మహనీయులు పూలే, అంబేద్కర్, కాన్షిరాం మార్గంలో నడిచి ఈ సమాజం కోసం తన వ్యక్తి గత జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు మాయవతి అంటూ వాఖ్యనించారు. భారతదేశ బహుజన ప్రజలకు భారత రాజ్యాంగమే రక్షణ అట్లాంటి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం నిరంతర పోరాటం చేసేది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, ఈసీ మెంబెర్ ఐతం ఉపేందర్, మహబూబాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ గుగులోత్ భారతనరేశ్ నాయక్, పెద్దగూడూరు మండల అధ్యక్షులు హేమంత్, రాంబాబు,సాగర్,జి. నరేష్.బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి...

- రామగిరి కోట ను టూరిజం హబ్‌గా మార్చండి..
- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

**తొలి అక్షరం/మంథని:** 'కాళేశ్వరం – మంథని – రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి... అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సంద ర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.



# పసుపు బోర్డు ప్రారంభించడం పట్ల మోడీ, అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం..

- రైతుల సంక్షేమాన్ని ఆలోచించేది బిజెపియ్యే..
- బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్..



**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 15:** నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ను ప్రారంభించడం పట్ల ప్రధాని మోడీ, అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం మండల బిజెపి అధ్యక్షులు చందు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నిత్యం ప్రజాపక్షమని రైతుల సంక్షేమాన్ని ఆలోచించేది బిజెపి పార్టీ ఘనత దక్కుతుందని అన్నారు. పాడిపంటలతో సిరిసంపదలతో జరుపుకునే సంక్రాంతి పండుగ నాడు పసుపు బోర్డు ప్రారంభించడం ఒక అద్భుతమైన ఘట్టమన్నారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు పార్లమెంట్ ఎన్నికల ప్రజల పక్షాన కొట్లాడి మరి పసుపు బోర్డును మంజూరు చేసిన ప్రజలారా తీర్చుకుంటారని ఆ రోజే చెప్పడం జరిగిందని, ఆ మాటను చూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి అరవింద్ కు యావత్ తెలంగాణ రైతుల పక్షాన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచ యాకిరెడ్డి, నల్లాని పాపారావు, చట్లసంతోష్, కుక్కల ఐలయ్య,భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి...

- క్రీడల్లో గెలుపు ఓటములు సహజం: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు...



**తొలిఅక్షరం/పెద్దపల్లి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ బుధవారం సాయంత్రం ముగిసాయి.ఇందులో విజేతలైన వారికి స్థానిక నాయకులతో కలిసి బహుమతులను అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.తెలుగు వారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.విన్నర్ గా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ.10 నగదు బహుమతిని,రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ.5 వేల నగదు బహుమతిని,షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి,సుకన్య,గాజుల ప్రవీణ్,నల్లపు తిరుపతి,పిట్టల స్వామి,పలువురు పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

**తొలిఅక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, జనవరి 15:** జువ్వి రాములమ్మ బర్త లక్ష్మయ్య వయస్సు 50 సంవత్సరాలు వృత్తి



వ్యవసాయం కులం ముదిరాజ్ నివాసం కమలనగర్, మేడిపల్లి. సొంత ఊరు కసార్లపాడు గ్రామం అర్వపల్లి మండలం, సూర్యాపేట జిల్లా. తన బర్త అయిన జువ్వి లక్ష్మయ్య తండ్రి వీరయ్య వ 65 సంవత్సరాలు, దినసరి కూలి, ఇద్దరు కలిసి తన కూతురు ఇంటికి (కమలనగర్, మేడిపల్లి) కి గత వారం క్రితం వచ్చారు. సోమవారం నాడు మద్యాహ్నం సుమారు 01:30 గంటలకు తన కూతురు ఇంటి ముందు నుండి తన బర్త బయటకు వెళ్ళి మరలా ఇంటికి తిరిగి రాలేదు అని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్మృతి, ప్రతీక సెంచరీల మోత



**• ఐర్లాండ్‌తో మూడో మ్యాచ్‌లో చెలరేగిన బ్యాటర్లు**

భారత మహిళల జట్టు వన్డే హిస్టరీలో రికార్డు స్థాయి స్కోర్ నమోదు చేసింది. ఐర్లాండ్?తో జరుగుతున్న మూడో మ్యాచ్?లో టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 435 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (154 పరుగులుబీ 129 బంతుల్లోబీ 20%<x4, 1ఇ%6), స్మృతి మంధాన (135 పరుగులుబీ 80 బంతుల్లోబీ 12%ఇ4, 7ఇ%6) సెంచరీల మోత మోగించారు. రిచా ఘోష్ (59 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ, ఫ్రేయా, జార్జియానా తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక వన్డే చరిత్రలో భారత్? మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్ కాగా, ఓవరాల్?గా ఈ రికార్డు న్యూజిలాండ్ పేరిట ఉంది. 2018లో డబ్లిన్ వేదికగా ఐర్లాండ్?పై కివీస్ మహిళల జట్టు 491-4 స్కోర్ నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో ఇదే అత్యధిక స్కోర్.టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ఇండియా మొదటి ఓవర్ నుంచే బాదడం ప్రారంభించింది. ఓపెనర్లు స్మృతి, ప్రతీక బౌలరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. వీళ్ల దూకుడుకు 12 ఓవర్లలోనే జట్టు స్కోర్ 100 దాటింది. స్మృతి- ప్రతీక జోడీ జోరుకు ఐర్లాండ్ బౌలింగ్ తేలిపోయింది. ఈ క్రమంలోనే స్మృతి 70 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసింది. భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన మహిళా క్రికెటర్?గానూ రికార్డు సాధించింది. సెంచరీ తర్వాత దూకుడుగా ఆడిన స్మృతి క్యాచౌట్?గా పెవిలియన్ చేరింది. దీంతో 233 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. ఈ జోడీ జోడీ కేవలం 26.4 ఓవర్లలోనే 233 పరుగులు జోడించడం విశేషం. ఆ తర్వాక కూడా జోరు పెంచింది. ఈ క్రమంలోనే కెరీర్?లో తొలి వన్డే సెంచరీ అందుకుంది. సెంచరీ తర్వాత మరింత దూకుడుగా ఆడుతూ 27 బంతుల్లోనే మరో 50 పరుగులు చేసింది. వన్? డౌన్?లో క్రీజులోకి వచ్చిన రిచా సైతం రఫ్ఫాడించడం వల్ల టీమ్ఇండియా తొలిసారి 400 పరుగుల మార్క్ క్రాస్ చేసింది.

# గౌతమ్ గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య విభేదాలు తీవ్రతరం

**• జట్టు ప్రదర్శనపై బీసీసీఐ సమీక్ష**





భారత క్రికెట్ జట్టులో ప్రస్తుతం విభేదాలు నడుస్తున్నాయి. టీమిండియా మాజీ ఆటగాడు, ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ టీమ్ కల్చర్ విషయంలో సీనియర్ ఆటగాళ్లతో ఒకే పేజీలో లేరని సమాచారం. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు ప్రదర్శనపై బీసీసీఐ ఇప్పటికే సమీక్ష నిర్వహించింది. అయితే, గంభీర్, సీనియర్ ఆటగాళ్ల మధ్య జట్టు కల్చర్, పద్ధతుల విషయంలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, కొంతమంది స్టార్ ఆటగాళ్లు హెూటళ్ల ఎంపిక, ప్రాక్టీస్ సమయాల విషయంలో ప్రత్యేక డిమాండ్లు చేయడం కోచ్‌కు ఇష్టం లేని విషయం. అటువైపు సీనియర్ ఆటగాళ్లు కోచ్ నుంచి సరైన కమ్యూనికేషన్ లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగా, జాతీయ సెలక్షన్ కమిటీ గంభీర్‌కు సెలక్షన్ పై అధిక హస్తం ఉండకూడదని అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. గంభీర్ ధోరణి ప్రముఖ ఆస్ట్రేలియన్ కోచ్ గ్రేగ్ ఛాపెల్‌ను గుర్తు చేస్తోందని మాజీ సెలెక్టర్ ఒకరు వ్యాఖ్యానించారు. గ్రేగ్ ఛాపెల్ భారత జట్టుకు కోచ్‌గా ఉన్నప్పుడు తాను తీసుకున్న కొన్ని నిర్ణయాలు పెద్ద వివాదాలకే దారితీశాయి. మరోవైపు, "గంభీర్ ఒక రవిశాస్త్రిలా మీడియా ఫ్రెండ్లీగా ఉంటే బాగుంటుంది. లేదంటే రాహుల్ ద్రావిడ్, గ్యారీ కిర్స్టెన్ లేదా జాన్ రైట్‌లా కూల్‌గా, దూరంగా ఉండి ఆటగాళ్లకు వేదిక ఇవ్వాలి. కానీ 'చాపెల్ విధానం' భారత్‌లో పనిచేయ దు" అని ఆ సెలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వివాదంలో మరింత చర్చకు దారితీసిన విషయం గంభీర్ వ్యక్తిగత సహాయకుడు. అతను ఆస్ట్రేలియాలో జట్టును ప్రతి చోటా అనుసరించాడని సమాచారం. "ఆ వ్యక్తి సెలెక్టర్ల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కారులో ఎందుకు కూర్చున్నాడు? వారికి ప్రైవేటుగా చర్చలు జరపడానికి వీలులేకుండా చేశాడు. అతనికి అడిలైడ్‌లో బీసీసీఐ హాస్పిటాలిటీ బాక్స్‌లో స్థానం ఎలా దక్కింది?" అని బీసీసీఐ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, టీమ్ సభ్యులకు ప్రత్యేకంగా కేటాయించిన ఫైవ్ స్టార్ హెూటల్ ప్రాంతంలో అతను బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేశాడు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో, ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్ పరిస్థితి అసహజంగా ఉందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# తండ్రి కోసం ప్యాలెస్ లాంటి ఇంటిని కొనేసిన శుభ్మన్ గిల్



ఆస్ట్రేలియా టూర్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. అయితే, గతాన్ని మర్చిపోయి, ఇప్పుడు భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌లలో దాన్ని భర్తీ చేయాలనుకుంటున్నారు. అయితే, ప్రస్తుతం తన ఇంట్లో ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తున్నాడు. లోహ్రీ ప్రత్యేక సందర్భంలో శుభ్‌మాన్ గిల్ తన మొత్తం కుటుంబంతో కలిసి కనిపించాడు. అతను తన కుటుంబంతో కలిసి తన కొత్త విలాసవంతమైన ఇంట్లో లోహ్రీ పండుగను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. సోషల్ మీడియాలో ఫొటోలను పంచుకోవడం ద్వారా గిల్ తన అభిమానులకు ఈ సమాచారాన్ని అందించాడు. లోహ్రీ పండుగను జనవరి 13న దేశవ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకున్నారు. గిల్ తన కుటుంబ సభ్యులతో కూడా ఉన్నారు. తన కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను చేసుకున్నాడు. ఒక రోజు తర్వాత (జనవరి 14), గిల్ తన సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి ఫోటోలను పోస్ట్ చేశాడు. ఒక వీడియోను కూడా పంచుకున్నాడు. ఇందులో ఈ యంగ్ ప్లేయర్ కుటుంబ సభ్యులు జ్యోతి వెలిగించేందుకు సిద్ధమవుతున్నారు. గిల్ తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ నుంచి ఏడు ఫోటోలను, ఒక వీడియోను పోస్ట్ చేశాడు. శుభ్‌మాన్ తల్లిదండ్రులు, అతని సోదరి కాకుండా, అతనికి దగ్గరగా ఉన్న ఇతర వ్యక్తులు ఫోటోలలో కనిపిస్తున్నారు. గిల్ పోస్ట్‌తో పాటు ప్రత్యేక క్యాప్షన్ కూడా ఇచ్చాడు. శుభ్‌మాన్ గిల్‌ను విజయవంతమైన క్రికెటర్‌గా మార్చడంలో అతని తండ్రి లఖ్వీందర్ గిల్ గొప్ప సహకారం అందించాడు. తాను క్రికెటర్‌ని కావాలనుకున్నానని, అయితే అది కుదరకపోవడంతో తన కొడుకు క్రికెటర్‌గా మారేందుకు సహకరించాడని చెబుతుంటాడు. గిల్ పంజాబ్‌లోని ఫజిల్కాలో జన్మించాడు. ఆ తర్వాత అతని తండ్రి తన ఫాజిల్కా ఇంటిని విడిచిపెట్టి, శుభ్‌మాన్ క్రికెట్ శిక్షణ కోసం మొహాలీకి వచ్చాడు. అయితే, తన తండ్రి త్యాగం, అంకితభావానికి బదులుగా, అతని కుటుంబానికి ఇప్పుడు విలాసవంతమైన ఇల్లు బహుమతిగా లభించింది.



# చాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెర్మనీకి రోహిత్ శర్మ !

లాహెూర్: చాంపియన్స్ ట్రోఫీని ఈసారి పాకిస్థాన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ ప్రారంభోత్సవ వేడుక ఫిబ్రవరి 16వ లేదా 17వ తేదీన నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆ ఓపెనింగ్ సెర్మనీ ఈవెంట్‌కు భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాజరవుతాడన్న నమ్మకం ఉందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. కెప్టెన్ల ఫోటోషూట్ కోసం ఐసీసీ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ తెలిపింది. కరాచీలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి టోర్నీ ప్రారంభంకానున్నది. అయితే ఇండియా తన మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా ఆడనున్నది. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా ఫస్ట్ మ్యాచ్‌లో తలపడనున్నది. ప్రీ టోర్నీ ఈవెంట్లకు హాజరయ్యే కెప్టెన్లు, ఆటగాళ్లు, టీం అధికారులకు వీసా జారీ చేసేందుకు అన్ని క్లియరెన్సులు ఉన్నట్లు పీసీబీ తెలిపింది. దీని ఆధారంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా ఆ లిస్టులో ఉన్నట్లు పీసీబీ అధికారి తెలిపారు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్ ఆధారంగా ఓపెనింగ్ సెర్మనీ తేదీ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీలో సంజూకు నో ఛాన్స్!




ఈ ఏడాదికిగానూ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ టీమ్ఇండియా తుది జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం జనవరి 12 కల్లా ప్రకటించాల్సింది. కానీ, టీమ్ఇండియా కోరిక మేరకు ఈ వారంతం వరకు టైమ్? ఇచ్చింది. అప్పుడు టీమ్‌ను వెల్లడించినప్పటికీ ఫిబ్రవరి 13 వరకు ఏదైనా మార్పులు ఉంటే చేసుకొనే అవకాశాలు ఉన్నాయి. అయితే జనవరి 19న బీసీసీఐ సెలక్టర్లందరూ స్క్వాడ్‌ను వెల్లడిస్తారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి సంజు శాంసన్‌పైనా పడింది. చివరిసారిగా వన్డేలో (సౌతాఫ్రికాపై) సెంచరీ సాధించి మంచి ఊపుమీద ఉన్నాడు ఈ స్టార్ క్రికెటర్?. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తనను ఫస్ట్? ప్రిఫరెన్స్?గా భావించట్లేదని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. అసలు తనను కనీసం స్క్వాడ్‌లోనైనా తీసుకునే అవకాశం రాకపోవచ్చునేది వారి మాట. ఇదిలా ఉండగా, రెగ్యులర్ వికెట్ కీపర్‌గా యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ జట్టులో ఉండటం ఖాయమే అని అనిపిస్తోంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు రెస్ట్? ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీ కల్లా రెడీగా ఉండేలా చూస్తారని తెలుస్తోంది. గత వన్డే ప్రపంచ కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తించాడు. కానీ, ఈసారి మాత్రం తనను స్పెషలిస్ట్ బ్యాటర్‌గానే తీసుకొనే అవకాశం ఉంది. అందుకే పంత్‌కు బ్యాకప్‌గా ఎవరిని ఎంచుకుంటారనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఆ పొజిషన్ కోసం ముగ్గురు రెడీగా ఉన్నారు. వారిలో సంజు శాంసన్‌తో పాటు ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో ఇషాన్ కిషన్ అదరగొట్టేయడంతో బీసీసీఐ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. మరోవైపు సంజు కూడా ఏమాత్రం తక్కువగా ఆడలేదు. అంతర్జాతీయ మ్యాచుల్లోనూ భారీగా పరుగులు సాధించి సిద్ధమని చెప్పకనే చెప్పాడు. అయితే, మేనేజ్‌మెంట్ మాత్రం సంజును కేవలం టీ20 ప్లేయర్‌గానూ చూస్తోందనే వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గతేడాది పొట్టి ఫార్మాట్‌లో మూడు సెంచరీలు బాదేశాడు. ధ్రువ్ జురెల్ ఇప్పటివరకు వన్డే అరంగేట్రం చేయలేదు. ఐసీసీ టోర్నీకి అతడిని ఎంపిక చేసే అవకాశాలు దాదాపు లేనట్లే. ఇక ఈ ముగ్గురిలో ఇషాన్‌నే పంత్‌కు బ్యాకప్‌గా తీసుకుంటారని క్రీడా పండితుల విశ్లేషణ.

# బయట అనుకునేవన్నీ నిజాలు కావు.. రిటైర్‌మెంట్‌పై భారత బౌలర్ అశ్విన్



భారత స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా టూర్‌లో అనూహ్యంగా రిటైర్‌మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చాడు. అయితే ఆయనకు అవమానం జరగడంవల్లే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. మాజీ క్రికెటర్‌లు, క్రికెట్ విశ్లేషకులు కూడా నెట్టింట తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫేర్‌వెల్ టెస్టు ఆడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో వీటన్నింటిపై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించాడు. తన రిటైర్‌మెంట్ గురించి బయట అనుకొనేవన్నీ నిజాలు కాదని, ప్రస్తుత రోజుల్లో ఫ్యాన్ వార్ అనేది ఓ రేంజ్?లో ఉందని వ్యాఖ్యానించాడు. తాను బ్రేక్ కావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, అందుకే ఈ సిరీస్ మధ్యలోనే బయటకి వచ్చేశానని చెప్పారు. తన రిటైర్‌మెంట్ ప్రకటన గురించి బయట రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని, అందులో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు.ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడితే బాగుండునన్న మాజీల అభిప్రాయాలపై కూడా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా ఇలాంటి ఫేర్‌వెల్ మ్యాచ్‌లకు తాను అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వనని, అదేమంత ముఖ్యమైన విషయం కాదని అన్నాడు. ఒకవేళ నాకు అలాంటి ఛాన్స్ ఇవ్వాలని స్క్వాడ్‌లోకి తీసుకొని, తర్వాత సమీకరణాల కోసం తుది జట్టు నుంచి తొలగిస్తూ సంతోషంగా ఉండగలనా అని అశ్విన్ ప్రశ్నించాడు. అభిమానుల నోట ఈయన ఇంకా ఎందుకు..? అనే మాట రాకముందే ఆటకు ముగింపు పలకడం మంచిదనుకున్నానని ఆయన చెప్పాడు.

# మరోసారి తండ్రి కాబోతున్న ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్..



ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ మార్నస్ లబుషేన్ మరోసారి తండ్రి కాబోతున్నాడు. ఆయన సతీమణి రెబెకా ఈ ఏడాది ఏప్రిల్‌లో తమ రెండో బిడ్డకు జన్మనివ్వబోతోంది. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ.. తమకు బాబు పుట్టబోతున్నాడంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో లబుషేన్ పోస్ట్ పెట్టాడు.'లిటిల్ సన్ రాకతో మా కుటుంబ సభ్యులు ముగ్గురం నలుగురం కాబోతున్నాం' అని క్యాప్షన్ పెడుతూ.. తన భార్య, కూతురుతో కలిసి దిగిన ఫోటోలను అభిమానులతో పంచుకున్నాడు. కాగా, లబుషేన్, రెబెకాకు 2017 వివాహం జరగగా.. 2022లో కూతురు హోలీ జన్మించింది. వచ్చే ఏప్రిల్ లో బాబుకు స్వాగతం పలకనున్నారు ఈ స్టార్ కపుల్.



# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం #SaveTheCinema అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

• వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు



టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్‌ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. ”రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.

# అనుష్క శెట్టి 'ఘాటి'లో తమిళ నటుడు.. ఫస్ట్ లుక్ రిలీజ్

అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే మూవీలో కీలక పాత్రలో నటిస్తున్న పాత్రను పరిచయం చేసింది. ఈ సినిమాలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు కీ రోల్ పోషిస్తుండగా ఆయన బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో విక్రమ్ దేసి రాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# కరీంనగర్ ఆలయాలను సందర్శించిన బ్రహ్మానందం



టాలీవుడ్ కమెడియన్ బ్రహ్మానందం సంక్రాంతి పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు బ్రహ్మానందం. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు బ్రహ్మానందంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిన్న జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బ్రహ్మానందం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇక ఇవాళ గిద్దెపేరుమాండ్ల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ పూజారి శంకర శర్మ.. బ్రహ్మానందం చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కరీంనగర్‌లోని తమ బంధువుల ఇంటికి.. సంక్రాంతి పండుగకు వచ్చినట్లు బ్రహ్మానందం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూడా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా ఆలయాల్లో బ్రహ్మానందం కనిపించే సరికి స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్రహ్మానందంతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు కరీంనగర్ వాసులు ఆసక్తి చూపారు.



# మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత

ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ బుధవారం తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

# పోంగల్ స్పెషల్.....జైలర్-2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్–2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.




# గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

# దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ

రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి వీడి12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

